*సంగారెడ్డిలో నూతన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ ప్రారంభంతో తెలంగాణాలో తమ సరఫరా చైన్‌ను బలోపేతం చేసిన ఫ్లిప్‌కార్ట్ ; రాష్ట్రంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 40వేలకు పైగా ఉద్యోగాల కల్పనలో సహాయం*

- గౌరవనీయ తెలంగాణా రాష్ట్ర పట్టణ పరిపాలన, నగరాభివృద్ధి , పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖామాత్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కె టి రామారావు) ఈ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాన్ని వర్చ్యువల్‌గా ఫ్లిప్‌కార్ట్ నాయకత్వంతో కలిసి ప్రారంభించారు

- దాదాపు నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ నూతన ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రం మరింతగా ఫ్లిప్‌కార్ట్ యొక్క సరఫరా చైన్ మౌలిక సదుపాయాలను రాష్ట్రంలో బలోపేతం చేస్తుంది.

- ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 40వేల ఉద్యోగాల కల్పనలో అత్యంత కీలకమైన పాత్రను పోషించనున్న ఫ్లిప్‌కార్ట్ ; వేలాది స్థానిక వ్యాపారులను లక్షలాది మంది వినియోగదారులతో అనుసంధానించనుంది

హైదరాబాద్, తెలంగాణా, 02 మే 2023 : భారతదేశంలో దేశీయంగా వృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్‌కార్ట్ తమ కార్యకలాపాలను తెలంగాణాలో మరింతగా విస్తరించడంతో పాటుగా తమ సరఫరా చైన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ సంగారెడ్డిలో తమ నూతన ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాన్ని (ఎఫ్‌సీ)ని ప్రారంభించింది. ఈ నూతన ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాన్ని వర్చ్యువల్‌గా నేడు గౌరవనీయ తెలంగాణా రాష్ట్ర పట్టణ పరిపాలన, నగరాభివృద్ధి, పరిశ్రమలు, వాణిజ్య, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖామాత్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కె టి రామారావు) ; తెలంగాణా రాష్ట్ర ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ ; ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈఓ శ్రీ కళ్యాణ్ కృష్ణమూర్తి ప్రారంభించారు.

దాదాపు నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఎఫ్‌సీ , ఈ-కామర్స్‌ను మరింతగా కలుపుకోవడంతో పాటుగా మరింత మందికి అందుబాటులోకి తెచ్చేటప్పుడు స్థానిక విక్రేతలు, ఉద్యోగార్హత కలిగిన యువత, వినియోగదారులకు సాధికారిత కల్పించడం ద్వారా భారతదేశపు డిజిటల్ కామర్స్ వృద్ధికి చేయూతనందించాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను మరింతగా వృద్ధి చేస్తుంది. ఈ నూతన ఎఫ్‌సీ విస్తృత శ్రేణి ఉత్పత్తి విభాగాల డెలివరీ, లాజిస్టిక్స్‌కు తగిన మద్దతు అందిస్తుంది. ఈ ఉత్పత్తులలో ఫర్నిచర్, భారీ అప్లయెన్సస్ వంటివి సైతం ఉన్నాయి. వీటిని తెలంగాణాలోని వేలాది మంది స్థానిక విక్రేతలు, ఎంఎస్‌ఎంఈలు అందించనున్నారు. వీరికి జాతీయ మార్కెట్‌ను చేరుకునే అవకాశం సైతం ఈ ఎఫ్‌సీ కల్పిస్తుంది. ఇప్పటి వరకూ ఫ్లిప్‌కార్ట్ యొక్క ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ రాష్ట్రంలో 14వేల మందికి పైగా విక్రేతలకు సాధికారితను ప్రధాన స్రవంతి ఆర్థిక వ్యవస్థలో చేరడం ద్వారా కల్పించడంతో పాటుగా దేశంలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను సైతం తీర్చింది. ఫ్లిప్‌కార్ట్ యొక్క సరఫరా చైన్ కార్యకలాపాలు తెలంగాణా యొక్క ఆర్థిక వ్యవస్థకు సైతం తోడ్పాటునందిస్తూ ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 40వేల ఉద్యోగాలను సృష్టించనుంది.

ఈ ఆవిష్కరణ సందర్భంగా గౌరవనీయ తెలంగాణా రాష్ట్ర పట్టణ పరిపాలన, నగరాభివృద్ధి , పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖామాత్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కె టి రామారావు) మాట్లాడుతూ ''స్థానిక ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడంతో పాటుగా వేగవంతంగా మెరుగుపడేందుకు డిజిటలీకరణ అవకాశాలను మెరుగుపరిచింది. ఈ-కామర్స్ దీనిని మరింత బలోపేతం చేసింది. ఎంఎస్‌ఎంఈల వృద్ధికి తగిన వాతావరణం సృష్టించేందుకు ఫ్లిప్‌కార్ట్ చేస్తున్న ప్రయత్నాలను నేను అభినందిస్తున్నాను మరియు రాష్ట్రంలో ఆ సంస్థ పెట్టుబడులను స్వాగతిస్తున్నాము. ఫ్లిప్‌కార్ట్ యొక్క ఈ నూతన ఫెసిలిటీ తో స్థానిక విక్రేతలకు భారతదేశ వ్యాప్తంగా మార్కెట్ అవకాశాలు మెరుగుపడతాయి. మన స్థానిక కమ్యూనిటీలు ఈ డిజిటల్ విప్లవంలో పాలుపంచుకోవడాన్ని ప్రోత్సహిస్తున్నాము'' అని అన్నారు.

ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కళ్యాణ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ '' అత్యంత శక్తివంతమైన మౌలిక సదుపాయాలను నిర్మించడం ఈ-కామర్స్ కు వెన్నుముకగా నిలుస్తుందని మేము

గుర్తించాము. చిన్న, భారీ వ్యాపార సంస్థలకు సమానమైన అవకాశాలను ఇది సృష్టించనుంది. అలాగే దేశవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులను చేరుకునేందుకూ సహాయపడనుంది. దేశపు ఆర్థిక వ్యవస్థ వృద్ధి పట్ల మా నిబద్ధతకు అనుగుణంగా, మేము అతి ముఖ్యమైన పెట్టుబడులను దేశవ్యాప్తంగా మా అప్‌స్కిల్లింగ్ అవకాశాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక ఆవిష్కరణల ద్వారా చేశాము. గత కొద్ది సంవత్సరాలుగా, తెలంగాణాలో మేము గణనీయంగా పెట్టుబడులు పెట్టడంతో పాటుగా విక్రేతలు, ఎంఎస్ఎంఈలు, కళాకారులు, కిరాణాలు మరియు మా ఎకోసిస్టమ్ భాగస్వాములకు వృద్ధి అవకాశాలను సృష్టించాము. సంగారెడ్డి ఎఫ్‌సీ ఏర్పాటుతో రాష్ట్రంలో వ్యాపారవేత్తలకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయని ఆశిస్తున్నాము మరియు జాతీయ మార్కెట్‌తో వారు మిళితం కావడమూ మరింత శక్తివంతం కానుంది. సాంకేతిక శక్తిపై మరింతగా ఆధారపడటంతో పాటుగా విస్తృత శ్రేణి మౌలిక సదుపాయాలతో భారతదేశంతో పాటుగా ఇక్కడి ప్రజల వృద్ధిని మరింత వేగవంతం చేయనున్నాము''అని అన్నారు.

తెలంగాణాలో ఫ్లిప్‌కార్ట్ యొక్క కీలకపెట్టుబడులలో ఆరు ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు కూడా ఉన్నాయి. హోమ్ అప్లయెన్సస్, ఫర్నిచర్, భారీ అప్లయెన్సస్, గ్రోసరీ సహా లక్షలాది ఉత్పత్తులను ఇక్కడ అందుబాటులోకి తీసుకువస్తున్నాము. రాష్ట్రంలో దాదాపు100 డిస్ట్రిబ్యూషన్ హబ్‌స్‌ను కలిగి ఉండటంతో పాటుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా 40వేల కు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. నేడు తెలంగాణాలో దాదాపు 5వేల కిరాణాలు ఫ్లిప్‌కార్ట్ యొక్క కిరాణా డెలివరీ ప్రోగ్రామ్‌తో భాగస్వామ్యం చేసుకోవడంతో పాటుగా లక్షలాది డెలివరీలను చేయడం ద్వారా తమ ఆదాయం వృద్ధి చేసుకుంటున్నాయి. గత సంవత్సరం, ఫ్లిప్‌కార్ట్ ఒక అవగాహన ఒప్పందాన్ని సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టీతో చేసుకుంది. దీనిద్వారా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ మరియు తెలంగాణాలోని స్వయం సహాయక బృందాల కోసం మార్కెట్ అవకాశాలను అందించడంతో పాటుగా వృద్ధికి తోడ్పడుతూ దేశవ్యాప్తంగా ఫ్లిప్‌కార్ట్ యొక్క లక్షలాది మంది వినియోగదారులకు చేరుకునే అవకాశం కల్పిస్తుంది.

రాష్ట్రంలో ఫ్లిప్‌కార్ట్‌కు గ్రీన్ డాటా సెంటర్ ఉంది. పునరుత్పాదక విద్యుత్ శక్తివంతమైన ఈ కేంద్రం, సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటుగా స్థిరమైన విలువ గొలుసు నిర్మించడంలో కంపెనీ ప్రయత్నాలను నొక్కి చెబుతుంది.

*ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ గురించి ః*

భారతదేశంలో అగ్రశ్రేణి డిజిటల్ కామర్స్ సంస్థలలో ఒకటి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్. దీని గ్రూప్ కంపెనీలలో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, ఫ్లిప్‌కార్ట్ హెల్త్+ మరియు క్లియర్ ట్రిప్ భాగంగా ఉన్నాయి.

2007లో ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్, కోట్లాది మంది వినియోగదారులు, అమ్మకందారులు, చిరు వ్యాపారులను భారతదేశపు ఈ-కామర్స్ విప్లవంలో భాగంగా చేసింది. నమోదిత వినియోగదారుల సంఖ్య 450 మిలియన్లు మరియు 80కు పైగా విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులను అందిస్తుంది. షాప్సీ సెల్లర్స్‌తో కలిపి ఈ ప్లాట్‌ఫామ్‌పై 11 లక్షల మంది సెల్లర్స్ ఉన్నారు.

భారతదేశంలో వాణిజ్యాన్ని ప్రజాస్వామ్యీకరించడం, ప్రాప్యత మరియు స్థోమత పెంచడం, వినియోగదారులకు ఆనందాన్ని అందించడం, ఈ పర్యావరణ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం మరియు నవీనతరపు వ్యవస్థాపకులకు మరియు ఎంఎస్‌ఎంఈలకు సాధికారిత కల్పించడం వంటివి చేస్తుంది. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్లు వంటి వినియోగదారులకు అనుకూలమైన సేవల ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి లక్షలాది మంది భారతీయులకు ఫ్లిప్‌కార్ట్ తీసుకువచ్చింది.

For more information, please write to media@flipkart.com